# జిల్లాలో గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలి


- రెహమాన్, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్
- మోడీ రాకను నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన




**ములుగు, జులై 07 (తీన్మార్ న్యూస్):**

వెనుకబడిన ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ డిమాండ్ చేశారు. రేపు వరంగల్ పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, తెలంగాణ విభజన చట్టంలోని హామీలను అమలు చేసి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. తమ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే, ఉన్నత విద్యలో అవకాశాలు వస్తాయని, తమ బతుకులు బాగు పడతాయని ఆశించిన వారి ఆశలు అడియాశలు అయ్యాయని విమర్శించారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీకి, తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు లేదని తెలిపారు. పేదల సంక్షేమం మరిచి, ఆదాని అంబానీల సేవలో తరిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని రెహమాన్ డిమాండ్ చేశారు. తెలంగాణకు ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీ, మైనింగ్ యూనివర్సిటీల ఏర్పాటు చేసిన తరువాతనే నరేంద్రమోడీ తెలంగాణలో అడుగు పెట్టాలని, లేదంటే చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు నరేంద్ర మోడీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొత్కు ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి.సాగర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ళ జోసెఫ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జడల. రాజేశ్వరి, జంపాల పవన్, మమత, సమత, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న ఆశావర్కర్లు తెలంగాణలోనే : మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్):**

దేశంలో అత్యధికంగా వేతనం తీసుకుంటున్న ఆశా వర్కర్లు తెలంగాణలోనే ఉన్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆశా వర్కర్ల మొబైల్ బిల్లులను ప్రభుత్వమే భరిస్తున్నదని చెప్పారు. బస్తీ దవాఖానలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో కొత్తగా ఎంపికైన 15 వేల మంది ఆశావర్కర్లకు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి హరీశ్ రావు నియామక పత్రాలు అందేశారు. అనంతరం మాట్లాడుతూ ఒకప్పుడు ఏ రోగం వచ్చినా గాంధీ, ఉస్మానియా దవాఖానలకు వెళ్లేవాళ్లమని స్వరాష్ట్రంలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారని వెల్లడించారు. దీంతో ఉస్మానియా, గాంధీ హాస్పిటళ్లలో ఓపీ శాతం తగ్గిందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మూడు ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీశ్ చెప్పారు. కేసీఆర్ కిట్‌తో మాతా శిశు మరణాలను తగ్గించామని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా టీ-డయాగ్నొస్టిక్స్‌లో ఉచితంగా 134 పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణకు అసలైన డాక్టర్ హరీశ్ రావు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆశావర్కర్ల సేవలు మరచిపోలేనివని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణలోని ఆరోగ్య సేవలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానలవైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. కరోనా సమయంలో ఆశావర్కర్ల సేవలు విశేషమైనవని తెలిపారు. తెలంగాణకు అసలైన డాక్టర్ మంత్రి హరీశ్ రావు అని వెల్లడించారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ.9,750 వేతనం ఇస్తున్నామన్నారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గ్రామ అధ్యక్షుడికి లక్ష రూ. ఎల్ఓసి




**ములుగు, జులై 07 (తీన్మార్ న్యూస్):**

అనారోగ్యంతో బాధపడుతున్న ములుగు జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడికి ఎల్ఓసి కింద తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు ఇప్పించారు. గోవిందరావు పేట మండలం, చల్వాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాం పూర్ణ చందర్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. కిడ్నీ సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించడంతో ఎల్ఓసి ద్వారా రూ.1,00,000/- (లక్ష రూపాయలు) చెక్కును సతీష్ రెడ్డి, పూర్ణచందర్ సోదరుడు రవికి హైదరాబాద్ లోని తన కార్యాలయంలో అందించారు. వైద్యానికి మరింత ఖర్చు అయినా తాను అండగా ఉంటానని, పార్టీ, ప్రభుత్వం తరుపున సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు. పూర్ణచందర్ కు సర్జరీ విజయవంతంగా పూర్తై, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- జీఓ 59 క్రింద లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలి
- ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ములుగు, జులై 07 (తీన్మార్ న్యూస్):**

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్ లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధికరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణి లో నూతన ఆప్షన్ పై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీఓ 59 క్రింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఓ 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జీఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ లకు ఆయన సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం దరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్ ప్యురిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య భూ సంబంధిత అంశాల పై సంబంధిత అధికారులతో చర్చించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ మ్యూటేషన్ లు, నాలా కేసులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె. రమాదేవి, తహశీల్దార్ ఎం. సత్య నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థలో ఇది ఒక దుర్దినం

- రాహుల్ గాంధీ శిక్ష ను సమర్ధించిన గుజరాత్ కోర్ట్
- జనాకర్షణ చూడలేక తెరవెనుక ఉండి బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆడిస్తున్న నాటకం

**పెబ్బేరు, జూలై 07(తీన్మార్ న్యూస్):**



మోడీ ఇంటిపేరు వ్యవహారంలో పరువు నష్టం కేసు ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీ పై ఈ రోజు వివక్షపూరితంగా గుజరాత్ హైకోర్టు సింగిల్ బెంచ్ సమర్ధించింది దీని నిరసిస్తూ పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం న్యాయ వ్యవస్థను తమ చేతిలోకి తీసుకొని ఇష్టానుసారంగా విపక్ష నాయకులపై శిక్షణ అమలు చేస్తున్నారని అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై ప్రజా ఆకర్షణ చూడలేక కేంద్రం ఇటువంటి దుశ్చర్యలను అవలంబిస్తుందని, రాహుల్ గాంధీ ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని, నరేంద్ర మోడీ ప్రభుత్వం అయినా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత ఆరోపణలను విజయవంతంగా చేదిస్తామని తెలిపారు. రాజకీయ రంగంలో మహిళ అయినా సోనియా గాంధీ పై అనేక అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఏ యొక్క నాయకుడు పై కోర్టు మెట్లు ఎక్కలేదని, రాహుల్ గాంధీ ప్రశ్నలకు పార్లమెంట్లో సమాధానం చెప్పలేక న్యాయ వ్యవస్థను అడ్డం పెట్టుకొని, రాజ్యాంగాన్ని అపవాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి జయపాల్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గంధం సునిల్ మాజీ డైరెక్టర్ రాములు మండల్ ఎస్సీ అధ్యక్షులు బాలచందర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు రజక నరసింహ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వినయ్, కంచిరావుపల్లి గ్రామ అధ్యక్షుడు రాముడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి ప్రసాద్, గంధం అంజి, రామకృష్ణ లోకేష్ రాజేష్, సుధాకర్ గౌడ్ శివ, రాజ గౌడ్, కిరణ్, రాజు గౌడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**రాజాపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

మహాజన నేత దండోరా దళపతి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు రాజాపేట మండల కేంద్రంలో, ఎంఈఎఫ్ ( మాదిగ ఉద్యోగుల సమైక్య ) కన్వీనర్, ఇంజ మహేష్ మాదిగ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, పిహెచ్సి డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ సుప్రియ, మండల నాయకులు, పెద్దల ప్రభాకర్, పట్నం బాలరాజు, ఇంజ ఐలయ్య, కర్ణాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.





# పరిశోధకుడు కుమారస్వామి డాక్టరేట్ ప్రకటించిన పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి

**హన్మకొండ, జులై 07 (తీన్మార్ న్యూస్):**



కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మనజ్మేంట్ పరిశోధకుడు కుమారస్వామి మోరకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి శుక్రవారం డాక్టరెట్ ప్రకటించారు. డాక్టర్ కుమారస్వామి మోర ఇంపాక్ట్ అఫ్ జిఎస్టి ఆన్ స్మాల్ బిజినెస్ ఎంటర్ప్రిసెస్ ఏ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య పి వరలక్ష్మి పర్యవేక్షణలో పూర్తీ చేసారు. ఐనవోలు మండలం, పున్నేల్ గ్రామం, వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ కుమారస్వామి మోర ప్రస్తుతం హైదరాబాద్ లోని భద్రుక కాలేజీ అఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మనజ్మేంట్ లో కామర్స్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్నారు. డాక్టర్ కుమారస్వామి మోర ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# రాహుల్ గాంధీ నీ చూస్తే మోడీకి భయం

- మక్తల్ నియోజకవర్గ యువ నాయకులు"కావలి రవి"

**మక్తల్, జూలై 07(తీన్మార్ న్యూస్):**

న్యాయవ్యవస్థపై కూడా పెత్తనం చేసి తీర్పులు గుజరాత్ హైకోర్టు తీర్పు మోడీ విధానాలకు నిదర్శం బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన' మక్తల్ నియోజకవర్గం యువ నాయకులు కావలి రవి మక్తల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని చూస్తే ప్రధాన మంత్రి మోడీకి వణుకు పుడుతుందని'మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కావలి రవి వ్యాఖ్యానించారు. శుక్రవారం గుజరాత్ హై కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ న్యాయ వ్యవస్థపై పెత్తనం చేస్తూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ విధానాలు కార్పోరేట్ల కొమ్ము కాసేలా ఉన్నాయన్నారు. అదానీకి దోచి పెట్టిన సొమ్ముపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు దమ్ముంటే మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజల కోసం పని చేసే నిఖార్సయిన నేత రాహుల్ గాంధీ మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు.



# పరిశుభ్రత పాటించకపోవడం విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్









- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
- రాష్ట్ర బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య సంఘం నాయకులు శివ నాయక్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):

వనపర్తి జిల్లా, అమరచింత మండలం, కస్తుర్భా బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కావడంతో కలుషిత ఆహారం తిని 40 నుండి 50 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినులు కొందరు వాంతులు చేసుకోగా మరికొందరు కడుపునొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య సంఘం నాయకులు శివ నాయక్ జిల్లా మురళి కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 8 మంది విద్యార్థులను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ అమరచింత మండల కేజీబీవీ పాఠశాలలో 40 నుండి 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురి కావడం తీవ్ర ఆందోళన విషయమని %బూ% నీ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్, జ్యోతిబాపూలే హాస్టల్, కేజీబీవీ హాస్టల్లో, చాలా చోట్ల నాణ్యమైన ఆహారం లేక పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని డిమాండ్ చేశారు. అమరచింత కేజీబీవీ విద్యార్థులను పరామర్శించిన రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమరచింత పరిధిలోని కేజీబీవీ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించడం జరిగింది వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి ఆరా తీయడం జరిగింది తక్షణమే కేజీబీవీ లోని విద్యాధికారిని, భోజనానికి సంబంధించిన సిబ్బంది పై ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్యను అన్ని ప్రభుత్వ హాస్టల్లో దృష్టిలో ఉంచుకొని ఇటువంటి చర్య ఏ హాస్టల్లో పురావృతం కాకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కే. జి.బి.వి అమరచింత లో విషాహారం తిని అనారోగ్యానికి గురైన విద్యార్థుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు త్వరగా కోలుకుంటున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శు క్రవారం తెల్లవారుజామున నుండి అమరచింత కే.జి.బి.వి. బాలికల పాఠశాలలో కొంత మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురికావడంతో వెంటనే కొంతమందిని అమరచింత మరికొంత మందిని వనపర్తి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి వార్డుల వారీగా తిరుగుతూ వైద్యం జరుగుతున్న తీరును, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో సమీక్షించారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఫుడ్ పాయిజనింగ్ కు గల కారణాల పై పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందజేయడం జరుగుతుందని ఆరోగ్యం విషయంలో భయపడాల్సిన అవసరం లేదన్నారు. వసతి గృహాలు, కే.జి.బి.వి.లలో వంటలు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి కాబట్టి తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు.

## యూనిఫామ్ సివిల్ కోడ్ (యుసిసి) బిల్లును ఉపసంహరించుకోవాలి

- అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రహీం

భువనగిరి టౌన్, జూలై 07(తీన్మార్ న్యూస్):

పట్టణంలోని విద్యానగర్లో స్తానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంజుమన్ ఇస్లాహుల్ ముస్లింమీన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఎం ఎ రహీం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూనిఫామ్ సివిల్ కోడ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. శుక్రవారం రోజున కమిటీ నిర్వహించిన సమావేశం మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం, ఈ దేశంలో వివిధ మతాలు కులాలు చెందిన వారు వాళ్ళ ఇష్టానుసారంగా జీవిస్తుంటారు. ఈ యొక్క యూనిఫామ్ సివిల్ కోడ్ ద్వారా దేశంలో ఉన్న మతాల అన్నిటికీ ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. ప్రధానంగా మైనార్టీల పైన దళితులపైన ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను కాపాడాలని రాజ్యాంగంలోబడి చట్టాలు చేయాలని అన్నారు. ఈ బిల్లుని తక్షణమే ఉపసంహరించుకొని యెడల దేశంలో అనేక సమస్యలు తలెత్తే అవాశముందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లాం, ముస్లిం ఇన్ కార్యదర్శి ఇక్బాల్ చౌదరి, కమిటీ సభ్యులు ఖజాబషీరుద్దీన్, అమీన్ మెమన్, మౌలానా భాకి,ఇబ్రహీం, ఇమ్రాన్, షరీఫ్, జలీల్, అంజథ్, ఖాజాఅజిముద్దీన్, షానూర్, రషీద్, హనీఫ్, సుజఒద్దిన్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, జూలై 07(తీన్మార్ న్యూస్):

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 47 మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 23 లక్షల 97 వేల విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలలో సీఎం సహాయ నిధి పథకానికి ప్రత్యేకత ఉందన్నారు. అనారోగ్య కారణాలతో ఆస్పత్రులలో చేరి శాస్త్ర చికిత్సలు చేసుకున్న వారికి సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, పోకల శ్రీవిద్య రాజు, డి.సి.యం.ఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మైనారిటీ నాయకులు యం.డి యూసుఫ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టిబాబు నాయక్, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, డిసీసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మండల రైతు బంధు సమితి అద్యక్షులు గడగోజు ఏడుకొండలు, పాక్స్ చైర్మన్లు వేలిశెట్టి రామకృష్ణ, జేర్రిపోతుల రాములు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ ఇంఛార్జి లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ, గ్రామ శాఖ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ములుగులో గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలి

- నేడు జరగబోవు మోడీ సభను అడ్డుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు, జులై 07 (తీన్మార్ న్యూస్):

శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ములుగు జిల్లాలో వెంటనే గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలని, లేకపోతే రేపు హన్మకొండలో జరిగే మోడీ సభను అడ్డగిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల్ల భరత్ కుమార్, ఆకుతోట చంద్రమౌళి, గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఆలోత్ దేవ్ సింగ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, మైనారిటీ జిల్లా నాయకులు శర్బుద్దిన్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జక్కుల రేవంత్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధికార ప్రతినిధి అంగోత్ వంశీకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ బోయిని రాజు, మండల ఉపాధ్యక్షులు హర్షం రఘు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, సర్పంచ్ భద్రయ్య, ఎస్.సి. సెల్ జిల్లా నాయకులు బొడ రఘు,నాయకులు వోరుగంటి కృష్ణ, సతీష్, అనిల్, రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె కు మద్దత్తు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు



మంగపేట, జులై 07 (తీన్మార్ న్యూస్):


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచన మేరకు శుక్రవారం మంగపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని 25 గ్రామపంచాయతీలోని సిబ్బంది (కార్మికులు ) చేస్తున్న సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనధికాలంగా జీతం ఇచ్చిన ఇవ్వకపోయినా గ్రామాల్లో ఎనలేని సేవలు చేస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడే కార్మికుల , న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న మీ పోరాటానికి మా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరే అంతవరకు మీ వెంటే ఉంటామని లేని యెడల ప్రభుత్వం పై పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా వుంటుంది అని సందర్భంగా అన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏంపెల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, మండల సీనియర్ నాయకులు ఎర్రంగాని సురేష్, మైపా లాలయ్య, మోడమ్ సత్యం, మూగల ముసలయ్య, ఎట్టి సారయ్య పొదెమ్ నాగేష్,బోడ రాంచంద్రం, యూత్ కాంగ్రెస్ నాయకులు బూర్గుల సతీష్, బోడ జయరాజు, సతీష్, మూగల చంటి, శ్రావణ్, బత్తుల అరవింద్, కిరణ్, సోహేల్, నవీన్, బోడ సతీష్, జాడి సాంబశివావు, గోమాసు లక్ష్మీనారాయణ, అకినపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన ప్రీ పిహెచ్డి పరిక్ష

- పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి

హన్మకొండ కేయు, జులై 07 (తీన్మార్ న్యూస్):


శుక్రవారం జరిగిన ప్రీ పిహెచ్డి పరిక్ష ప్రశాంతంగా జరిగినట్టు, సోషల్ సైన్సెస్, సైన్సెస్, ఇంజనీరింగ్, ఆర్ట్స్ విభాగాల ఫాకల్టీలలో మొత్తం 49 మంది పరిక్షలకు నమోదు చేసుకోగా, 49 మంది హాజరైనట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ జ్యోతి తెలిపారు. అనంతరం ఫార్మసీ కళాశాల పరిక్షా కేంద్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య టి



శ్రీనివాస రావు, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ జ్యోతి పరిశీలించారు. వారి వెంట ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ ప్రసాద్, సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు ఉన్నారు. అదే విధంగా పిజి నాల్గవ సెమిస్టర్ పరిక్షలల్లో ఖమ్మం ప్రియదర్శిని కళాశాల పరిక్షా కేంద్రంలో ఒక్కరు 1 మాల్ ప్రాక్టీసు కింద బుక్ చేసినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ జ్యోతి వెల్లడించారు.

# ఆదర్శ నేత డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని యువత గుర్తించాలి





**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 07 (తీన్మార్ న్యూస్):**

ప్రస్తుత సమాజంలో విద్యావంతులు యువత మేధావి వర్గం ఆదర్శంగా తీసుకునే రాజకీయ నాయకులు ఇంకా లేరు అనే జల్లెడ పట్టే తరుణంలో ఉన్నారు. మనం సమాజంలో ఒకప్పుడు మాజీ దేశ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 40 రూపాయల జీవితం తీసుకొని 20 రూపాయలు ఇంటి అవసరాలకు ఖర్చు చేసి మిగతా 20 రూపాయలు ప్రజాసేవకు ఉపయోగించారు అలాంటి నేతలలో నూతన సమాజంలో జాతీయ రాజకీయాన్ని అవపోషణ చేసిన అవినీతి మచ్చలేని ప్రజానేత డాక్టర్ జి చిన్నారెడ్డి ఉన్నారని మేధావి వర్గం యువత అందరికీ భరోసానిస్తున్నారు. సహచర ఎమ్మెల్యేలు సైతం తమని ఆదర్శంగా తీసుకోవడం,ఒకానొక సందర్భంలో ప్రభుత్వం సైతం ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన చిన్నారెడ్డి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు అంటే వారి క్రమశిక్షణ విలువలు వారి ప్రజాసేవ అంకితభావం అర్థమవుతుంది.

**క్రమశిక్షణతో కూడిన బాల్యం..**

వనపర్తి జిల్లా, గోపాల్పేట మండలం, జయన్న తిరుమలాపురం గ్రామంలో 1/ 6/ 1955లో పాపిరెడ్డి దుర్గమ్మ ల చిన్న కుమారుడు చిన్నతనంలోనే గ్రామాలలో ఉండే ప్రజల కష్టాలను సుఖాలను ప్రత్యక్షంగా చూశారు, ప్రాథమిక విద్య గ్రామంలో ప్రాథమికోన్నత విద్య వనపర్తి, హైదరాబాద్ నగరంలో ఉన్నత విద్య 1978లో బిఎస్సి అగ్రికల్చరల్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్బి, పిహెచ్డి యూనివర్సిటీ మలేషియా అగ్రికల్చరల్ సంబంధిత అంశంపై పిహెచ్డి పొందడం జరిగింది, ఇంతటి ఉన్నత విద్యను అభ్యసించిన ఇప్పటికీ నిరంతరం విద్యార్థి సమాజంలో జరుగుతున్న పరిణామాలను స్పష్టంగా అభ్యసిస్తుంటారు.

**విద్యార్థే రాజకీయ నాయకుడు అయితే..**

ఎవరు చేయలేని సాహసం చిన్నారెడ్డి చేశారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తన అసెంబ్లీ నియోజవర్గంలో విద్యార్థులే రాజకీయ నాయకులు అయితే ఏ విధంగా ప్రజాసేవలో ముందుకు నడుస్తారు, విద్యార్థులకు కావాల్సిన పథకాలు ఏవి? విద్యావ్యవస్థకు ప్రభుత్వం ఏ విధంగా భరోసానివ్వాలి, వారి నుంచి తెలుసుకోవడం కోసం విద్యార్థుల రాజకీయ పరిజ్ఞానం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**అపార ముందు చూపు వీరికే సొంతం..**

చిన్నారెడ్డి తన ముందుచూపుతో అభివృద్ధిని ముందుగానే పసిగట్టి కార్యరూపాన్ని సృష్టించేవారు వీరు ముందుచూపుతో చేసిన కార్యక్రమాలను నేడు మనం చూడొచ్చు, తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రము అవసరమని 2000 సంవత్సరంలో 41 ఒక్క మంది ఎమ్మెల్యేలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి తెలంగాణ స్వరాష్ట్రకలను ప్రజల్లో ప్రతిబింబ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 41 మంది ఎమ్మెల్యేలతో సంతకం చేయించి వారికి మెమొండం ఇవ్వడం జరిగింది, అది తెలంగాణ మలీ ఉద్యమానికి రూపం దాల్చింది, తెలంగాణ రాష్ట్రం కోసం స్వంత పార్టీ నేతలతో యుద్ధం చేయక తప్పలేదు చివరికి ఒప్పించి తెలంగాణ కలను సహకారం చేశారు. వనపర్తి ప్రజల అవసరాల రిత్యా తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏర్పాటులో ఆ సందర్భంలో కూడా వనపర్తి జిల్లా కావాలని ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి పుట్టిన గడ్డపై రుణం తీర్చుకోవడం కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా దీక్ష చేపట్టారు. వనపర్తి జిల్లాను సృష్టించాడు, వనపర్తి పట్టణాన్ని విద్యారంగ పఠనంగా మార్చి వనపర్తి కంటూ ప్రత్యేక స్థానం రూపొందించారు. రెవెన్యూ పరిపాలన సౌలభ్యం కోసం కొత్త రెవెన్యూ డివిజన్ల కోసం స్థానిక ప్రజలతో వారు చేస్తున్న దీక్షలో పాల్గొని వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు.

**వివిధ పదవులు వారి సొంతం అయినా క్రమశిక్షణ,విలువలు అవినీతి మచ్చలేని అంశాలే వారి సుగుణాలు..**

అగ్రికల్చర్ ఆఫీసర్గా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న తరుణంలో సంజీవ్ గాంధీ పరిచయంతో వీరి పట్ల గౌరవంతో పిలవగా కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం చేసిన వీరు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి రాష్ట్ర అధ్యక్షుని గా 1989, 1999,2004, 2014 నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు 2007 నుంచి 2009 వరకు గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు గా పని చేశారు. గతంలో చైర్మన్ ఆఫ్ పబ్లిక్ అకౌంటెంట్ కమిటీ చైర్మన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా కొనసాగుతున్నారు. 2009 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్ సీనియర్ నాయకులకు బాధ్యత ఇవ్వాలని అప్పటి యూపీఏ చైర్పర్సన్ శ్రీనివాస్ సోనియా గాంధీ డాక్టర్ జి చిన్నారెడ్డి పేరు ప్రస్తావించారంటే గాంధీ కుటుంబానికి వారికి ఉన్న ఆత్మీయ అనుబంధం అర్థమవుతుంది, ఏ బాధ్యత వహించిన క్రమశిక్షణ విలువలు వారి హద్దులు, ప్రజాసేవే వారికి నిత్యం, అవినీతి అనే పదవికి అర్థం తెలియకపోవడమే వారి ప్రయాణం సాఫీగా జరిగిందని భావించవచ్చు.

**కార్యకర్తలకు గురువుగా ప్రజలకు సేవకుడిగా నిస్వార్థపు జీవనం యువతకు ఆదర్శం..**

ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండాలని ప్రజల అవసరాలను తీర్చాలని కార్యకర్తలకు దేశానిర్దేశం చేస్తారు, ప్రభుత్వాలకు అధికారులకు వారధిగా ఉంటూ ప్రజల అవసరాలకు తీర్చాలని హితబోధిస్తారు. తన పదవిలో ఉన్న ప్రభుత్వం వీరిపై గౌరవంతో భద్రత సిబ్బందిని పంపిన సునీతగా తిరస్కరించారు. ప్రజలే నా బలం, ప్రజా సేవ నా జీవితం, ప్రజలకే నా జీవితం అంకితం, అంటూ ఏ ఆఫీస్ కి వెళ్ళినా వీరు మాట్లాడే భాష అధికారుల సైతం అభిమానులుగా మారుస్తారు, అంటే ఉద్యోగుల పట్ల వీరికి ఉన్న గౌరవం పదవిలో ఉన్న పదవి లేకుండా ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలు తీర్చడమే వీరి లక్ష్యం. అంతేతప్ప ఎటువంటి వివాదాలే లేనో నాయకుడిగా ఎదగాలంటే అది సాధ్యమేనా అందుకే వారి ఆదర్శ నడవడిక వల్ల సాధ్యమైంది, అధికారంలో కొనసాగినప్పుడు వీరి చేసినా ప్రజా ఉపయోగ పనులను కార్యకర్తలకు చెప్పి సరైన లీడర్ అని ధైర్యం చెబుతూ ఉంటారు అధికారులు.

**మండుటెండలో కూడా పట్టు వీడని విక్రమార్క నైజం..**

హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని వనపర్తి నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి ప్రతి తాండకు ప్రతి మున్సిపాలిటీ ఇంటికి మండుటెండలో సైతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను రాహుల్ గాంధీ విధానాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో విజయం సాధించారని నియోజవర్గ ప్రజలు అబ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎత్తున ప్రజలు వెంట ఉన్న తక్కువ సంఖ్యలో కార్యకర్తలు ఉన్న నిరుస్తాహపడకుండా కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని నింపుతూ ముందుకు సాగడంలో విజయం సాధించారు. అందుకే యువత నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యోగులు యావత్తు సమాజం ఈ ఆదర్శనేతను గుర్తించాలి. సమాజ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు జననేతను ముందుకు నడిపించాలి. అందరూ కలిసి చట్టసభల్లోకి పంపాలి.

వ్యాసకర్త:- చంద్రశేఖర్

## మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్



**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

ఈ నెల 10వ తేది నుండి జరుగుతున్న మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరవధిక సమ్మె కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథక%శీ% వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వమే కోడిగుడ్లను మరియు వంట గ్యాస్ ను ఉచితంగా ఇవ్వాలని, వంట చేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు 26,000 జీతం ఇవ్వాలి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట వేల కోట్లు ఖర్చుపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి పెండింగ్లో ఉన్న బిల్లులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నాయకులు సామల శోభన్ బాబు, గానబోయిన వెంకటేష్, సామల భాస్కర్, వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, వివిధ మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు వసంత, సంధ్య, లక్ష్మి, పారిజాత, అనసూర్య, నిర్మల, సునీత, వాణి అరుణా, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత



**మోటకొండూరు, జూలై 07(తీన్మార్ న్యూస్):**

నూతనంగా ఏర్పాటైన కదిరినిగూడెం గ్రామనికి నూతన గ్రామ పంచాయతీలో భనవాన్ని శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల భాగంగానే రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామస్తులు ఎమ్మెల్యే గొంగిడి సునీతకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల పాండు, జడ్పిటిసి పల్ల వెంకటరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల ఎంపీడీవో వీరస్వామి, ఉప సర్పంచ్ పాశం నరసింహ, వార్డు సభ్యులు పన్నాల పుష్పమ్మ, కోమటిరెడ్డి బుచ్చమ్మ, వేముల విట్టల్, రాంపల్లి సాయమ్మ, రాంపల్లి కృష్ణకుమార్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు, పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థాయికి మించి మాట్లాడితే ఖబర్దార్

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేశం

**భువనగిరి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

భువనగిరి పట్టణంలో స్థానిక రహదారి బంగ్లాలో నూతనంగా ఎన్నికైన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేపైళ్ల శేఖర్ రెడ్డి, ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఖండిస్తూ వాపును చూసి బలుపు అనుకుంటున్నా బిఆర్ఎస్ కార్యకర్తలు ఖబర్దార్ అని హెచ్చరించారు. రానున్న రోజులలో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. మండలంలో నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని అభివృద్ధి పైన నిలదీస్తే ప్రజల పైన దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని మండి పడ్డారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి ఓటమి భయము పట్టిందని తెలిపారు బిఆర్ఎస్ కార్యకర్తలు దళితులపై దాడులు ఆపకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ మరియు మండలఅధ్యక్షులు చిక్కుల వెంకటేశం, ఎల్లంల జంగయ్య, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొనకొండ వనిత, సీనియర్ నాయకులు కుక్క దూగు సోమయ్య, నక్కల ఆదినారాయణ, పాదం బాలకిషన్, దొనకొండ రాములు, ఎండి మజాహర్, ఎడ్ల శ్రీనివాస్, చుక్క స్వామి, ఎర్ర శ్రీరాములు, కోట మహేందర్, చిన్నం శ్రీనివాస్, ఫకీర్ కొండల్ రెడ్డి, కానుకుంట్ల బాబురావు, కానుకుంట్ల కొండల్, చిన్నం శ్రీనివాస్, కోట మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న చేసిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్మెన్



**అడ్డగూడూర్, జూలై 07(తీన్మార్ న్యూస్):**

మండల పరిధిలో చౌళ్లరామరం, కంచనపల్లి గ్రామాలలో పలు అభివృద్ధిపనులను ప్రారంభించి శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు డా,గాదరి. కిషోర్ కుమార్, జెడ్పి ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డీ వివరాలలోకి వెళ్తే చౌల్లరామారం గ్రామంలో 14లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి 15వ్యయంతో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులను ప్రారంభించి, 8లక్షల వ్యయం తో రామాలాయం ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసి అనంతరం కంచనపల్లి కె.జి.బి.వి పాఠశాలలో 2కోట్ల 30లక్షల వ్యయం తో నిర్మించదలచిన అదనపు తరగతి గదుల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచులు నిమ్మనగోటి జోజి, కూకునూరి జ్యోతివిషువర్ధనరెడ్డి, వైస్ఎంపిపి ద్రైద పురుషోత్తం రెడ్డి, పి.ఏ.సి.ఎస్ ఛైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతు బంధు సమితి జిల్లా నాయకులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెనలు తీపిరెడ్డి మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాధ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల చలపతి రెడ్డి, సీనియర్ నాయకులు రణధీర్ రెడ్డి, హన్మకొండ ఆనందా చారి, కూకునూరి వెంకట్ రెడ్డి మెట్టు భాస్కర్ రెడ్డి దర్శనాల మహేందర్ గూడెపు పరమేష్ చెడె రవి తలపాక మహేష్ మందుల కిరణ్ సల్ల నాగరాజు సూరారం రాజు బొల్లెడ్ల రవి మిక్కెర్ల సైదులు యాదగిరి సంబంధిత శాఖ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కెసిఆర్, కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు శంకర్ బాబు

**మహబూబ్ నగర్ జూలై 07(తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర గిండంగుల సంస్థ చైర్ పర్సన్ గా సింగర్ సాయిచంద్ భార్య వేధ రజీని సాయిచంద్ ను కార్పొరేషన్ చైర్ పర్సన్ గా నియమించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కు టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు శంకర్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోడంగల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు జి.శంకర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత సింగర్ సాయి చంద్ బిఅర్ఎస్ పార్టీ కోసం తన గోంతుతో ఎన్నో పాటలు పాడుతూ పాడుతూ నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్న సందర్భంలో హఠాత్తుగా గుండెపోటు తో చనిపోడంతో వారి కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగి పోయింది. పార్టీ కోసం పనిచేసిన సింగర్ సాయి చంద్ పార్టీ కీ చేసిన సేవలను గుర్తించి సాయి చంద్ బార్యకు తన భర్త స్థానంలో తిరిగి భార్యను కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు కేసీఆర్ కు కేటిఆర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## నందివనపర్తి గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యాచారం,జూలై 07(తీన్మార్ న్యూస్):**

ఎమ్మార్పీఎస్ పోరాటం సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తూ 29వ వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా నందివనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పంది వంశీ ఆధ్వర్యంలో నందివనపర్తి గ్రామంలో 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది వంశీ మాట్లాడుతూ ప్రాణాలు అడ్డం పెట్టుకొని అయిన సరే ఎ బి సి డి వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదన్నారు. కచ్చితంగా ఎ బి సి డి వర్గీకరణ సాధించి తీరుతామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండల నాయకులు సిద్దాపురం శ్రీకాంత్, కందికంటి ఆనంద్, గ్రామ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మూలి రాకేష్, కార్యదర్శి యంజాల వంశీ,ప్రచార కార్యదర్శి కందుకూరి చింటు, సహాయ కార్యదర్శి పంది అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులు మూలి శివ, ఎమ్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు ముచ్చర్ల రాకేష్, ఉపాధ్యక్షులు యంజాల అరుణ్, ప్రధాన కార్యదర్శి మూలి మనోహర్, కార్యదర్శి మూలి సూర్య, ప్రచార కార్యదర్శి గుండ్రపల్లి లడ్డు, సహాయ కార్యదర్శి పంది అఖిల్, కోశాధికారి ముచ్చర్ల సాయి కిరణ్, గ్రామ మాజీ అధ్యక్షులు యంజాల చంద్రకాంత్, మాజీ ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు కందికంటి అజయ్, తధితరులు పాల్గొన్నారు.



# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

- సమావేశ నిర్వహణపై అసహనం
- గత సమావేశం తీర్మానం మేరకు రాజపేటలో విధుల్లో చేరిన డాక్టర్ సుప్రియ
- సమావేశ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు

**రాజాపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు. పాల్గొన్న ప్రజాప్రతినిధులు కూడా మొక్కుబడిగా హాజరైనట్లు కనిపించింది. 17 శాఖలకు చెందిన అధికారులు పూర్తిగా హాజరు కాలేదు. కొందరు మాత్రం తమ శాఖలోని ఉద్యోగిని పంపించారు. అందుకు పలు కారణాలను సంబంధిత అధికారులు తెలిపారు. తమ శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించి మమ అనిపించారు. దీంతో జనరల్ బాడీ సమావేశం ఉద్దేశం నెరవేరినట్టు అనిపించడం లేదు. వేదిక పైన ఉండాల్సిన ముఖ్యులలో కేవలం ఇద్దరు మాత్రమే ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావులు ఉన్నారు. డిప్యూటేషన్ పై ఇతర మండలానికి వెళ్లిన మహిళా డాక్టర్ సుప్రియ వచ్చే జనరల్ బాడీ మీటింగ్ లోగా రాజపేటకు రావాలని వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనతో సమావేశం తీర్మానించగా గత జనరల్ బాడీ మీటింగ్ తీర్మానాన్ని ఆచరించి అందుకు స్పందనగా డాక్టర్ సుప్రియ తిరిగి రాజాపేట పిహెచ్ సిలో విధుల్లో చేరి సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. దీంతో సమావేశంలోని సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా తూతూ మంత్రంగా సాగిన సమావేశ నిర్వాణ పట్ల ఎంపీపీ ఎంపీడీవో లు వ్యవహరించిన తీరు పట్ల రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బేగంపేట ఎంపీటీసీ లేగల శ్రీలత పలువురు విమర్శించారు. గతంలో జరిగిన సమావేశాల మాదిరిగా చివరలో సభ్యులు మాట్లాడాలనే సాంప్రదాయాన్ని పక్కకు పెట్టడం ఎంతవరకు న్యాయమని సభ్యులను మాట్లాడే అవకాశం కల్పించినందుకు దాచేపల్లి రాజు ఆగ్రహించారు. అక్కరకు రాణి, ప్రజల, ప్రాంత సమస్యలు చర్చించని సమావేశాలు ఎందుకని అట్టి మీటింగులు దండగ అని అన్నారు. ఇలాంటి మీటింగ్ ల రావడం సమయము, ప్రభుత్వ డబ్బులు వృధా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు విద్యుత్ ఏఈ రవీందర్, డాక్టర్ సుప్రియ, ఎంపిఓ దినకర్, లైబ్రేరియన్ రుకోధర్, వ్యవసాయ అధికారిని మాధవి, పశు వైద్యాధికారి చంద్రారెడ్డి, మిషన్ భగీరథ రమణ, ఐకెపి తరపున పుల్లంగారి రేఖ, పలువురు హాజరయ్యారు. సమావేశ వివరాలను ఎంపీడీవో సూపరిండెంట్ హరితా దేవి నమోదు చేసుకున్నారు.





# డిమాండ్లు నెరవేర్చాలంటూ ఎంపీపీకి వినతి



**రాజాపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

గ్రామపంచాయతీ 2 వ, రోజు సమ్మె సందర్భంగా మండల పరిషత్ జనరల్ బాడీ లో ఎంపీపీ గోపగానీ బాలమని యాదగిరి కి సమ్మె డిమాండ్లు నెరవేర్చాలని వినతిపత్రం అందజేశారు. ప్రధాన డిమాండ్లు అయినగ్రామపంచాయతీ లో పనిచేసే ప్రతి ఒక్కరినీ రెగ్యులరైజ్ చెయ్యాలని, 51 జి ఓ ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.19500/- చెల్లించాలని, గ్రామపంచాయతీ లో పనిచేస్తూ మరణిస్తే 10.లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం చెల్లించాలని మొర్రి యాకయ్యఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎంపీటీసీ సుమలత, బొడ్డుల మౌనిక, రాపోలు కవిత తిరుపతి రెడ్డి, కొత్త జాల సర్పంచ్ ధర్మేందర్ సింగ్, సింగారం సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, కొండెరెడ్డి చెర్వు సర్పంచ్ చేరుకు విజయ కనకయ్య, గ్రామపంచాయతీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీ కోసం యోగా చేయాలి

**- సిడిపిఓ చంద్రకళ**

**రాజాపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

గర్భిణీలు సాధారణ డెలివరీ కోసం యోగా చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం రాజపేట మండలం నమిల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు సిడిపిఓ చంద్రకళ హాజరై తల్లులకు గర్భిణీలకు తల్లిపాలపై, నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించారు. గర్భిణీలకు సాధారణ ప్రసవం అయ్యేందుకు యోగ చేయటం తప్పనిసరి అని వారికి తెలియజేశారు. డాక్టర్ సలహాతో ప్రతి ఒక్కరూ రోజు యోగ చేయాలని సూచించారు. సమావేశము అనంతరం తల్లులకు అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా గుడ్డుపై అంగన్వాడి ముద్రతో వచ్చిన గుడ్లను పంపిణీ చేసి వాటిని పిల్లలకు ఏ విధంగా ఇవ్వాలో వివరించారు. సమావేశంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి, గర్భిణీ బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# బాలికలకు నాణ్యతమైన బువ్వ కాదు విషపు ఆహారం

- బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలి
- బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్
- విద్యార్థులతో వీడియో కాల్ లో పరామర్శ
- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





**దేవరకద్ర ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

వనపర్తి జిల్లా, అమరచింత మండలం, పాంరెడ్డి పల్లె గ్రామంలో కస్తూర్బా గురుకుల పాఠశాలలో కల్తీ ఆహారం తిని అశ్వస్థత గురి అయినా విద్యార్థులను స్వయంగా విద్యార్థులతో వీడియో కాల్ లో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు బాహుజన్ సమాజ్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల లో కాంట్రాక్టర్ సప్లై చేస్తున్నా నాసిరకం కూరగాయలు గుడ్లు కారణంగా సుమారు 70 మంది విద్యార్థుల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని ఆరోపించారు. ట్రీట్మెంట్ మంచిగా ఇవ్వని కోరారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యతమైన కడుపు నిండా బువ్వ పెట్టడం లేదు విషపు ఆహారం పెడుతున్నారని, కనీసం పేద విద్యార్థులకు మంచి కార్పొరేట్ స్థాయి విద్యా కూడా చెప్పడం లేదు కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటన కు బాద్యులైన సంబంధించిన వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాల కోరారు.కస్తూర్బా పాఠశాలలో కాంట్రాక్టర్ లు అందరూ ఎమ్మెల్యే భీనామీలే అని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్త కోట మండలం, సీనియర్ నాయకులు డేవిడ్ రాజ్, తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం కన్వీనర్ పాండురంగ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య



**దేవరకద్ర ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

వనపర్తి జిల్లా, మదనాపురం మండలం గ్రామానికి చెందిన సిల్మాత్ రేణుక భర్త పేరు చిన్న పాపన్న, వయసు 33 సంవత్సరాలు, కులం ఎరుకలి, వృత్తి కూలీ గత కొంతకాలం నుంచి కడుపునొప్పితో బాధపడుచుండెను అని, గురువారం సాయంత్రం తన తండ్రికి మరియు భర్తకు ఫోన్ చేసి తనకు విపరీతమైన కడుపునొప్పి వస్తుంది నేను చనిపోతాను అని చెప్పి ఇంట్లో సిలింగ్ ఫ్యాన్ కు చీర సహాయంతో ఉరివేసుకొని చనిపోయినదని తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కూతురు సంతానం. మృతురాలి తండ్రి బొజ్జన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. మృతురాలి శవం పోస్టుమార్టం కొరకు ప్రభుత్వ హాస్పిటల్ ఆత్మకూర్ కు తరలించారని పోలీసులు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- రెండో రోజు గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె
- పూర్తిగా మద్దతు ప్రకటించిన వ్యవసాయ కార్మిక సంఘం



**యాచారం, జూలై 07(తీన్మార్ న్యూస్):**

యాచారం లో సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పూర్తిగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి,వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం,పండగ సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో కారోబార్లు నరేందర్, రవి, రాము, కృష్ణ, శరణం, లాలయ్య, బాలు, అంజయ్య, జగన్, పరమేష్, లింగం కార్మికులు తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి



**రామన్నపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

మండంలోని కక్కిరేణి గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు చెన్నని రవి కుటుంబానికి వివిధ పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించి వెంటనే ఈరోజు మన ఆపద్బాంధవుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం మరియు 14 రకాల నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ రవి గ్రామ పంచాయితీ వర్కర్ గా, భార్య కి కూలి పనే దిక్కు సెంటు భూమి కూడా లేదు, రేకుల ఇంట్లో ఉంటూ ముగ్గురు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఎంతోమంది పేదవారి ఆకలి తీరుస్తున్న మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ అనేది మూడు పోయిరాళ్ళ మీద నాలుగు అన్నం మెతుకులు ఉడికించాలానే దృక్పథంతో మనం తినే అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం అనే సంకల్పంతో నేడు 950 మంది సైన్యం సహకారంతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తేడ్ల రాజ్ కుమార్, ఈదులకంటి శివకుమార్, పాపని జయప్రకాష్, నడిగోటి మల్లిక, వేముల చంద్రయ్య, చెన్నని నరసింహ, బోడ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 13న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ స్థానిక సుందరయ్య భవన్లో జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తృప్తి కొడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సంవత్సర పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఏళ్లు గడుస్తున్నా కూడా పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను పట్టించుకోవడంలేదని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కాళీ టీచర్ పోస్టులు లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని మధ్యాహ్నం భోజనం పథకానికి అధిక నిధులు కేటాయించాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. విద్యార్థులు మేనేజ్మెంట్ లు విద్యావేత్తలు అందరూ కూడా ఈ యొక్క బందును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యురాలు సంగీత, నాయకులు సందీప్, వీరేందర్, తరుణ్, షరీఫా, ప్రవళిక, ఊహ, రమ్య, వినయ్, వేణు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద బాలికలకు బుక్కెడు బువ్వలో కస్తూర్బా హాస్టల్లో ఫుడ్ పాయిజన్








- ఫుడ్ పాయిజన్ బాలికలకు పెట్టడంలో ప్రథమ స్థానం మనదే
- సమాజం సిగ్గు పడుతుంది ప్రజా సంఘాలు ఆరోపణలు
- 40 మంది విద్యార్థినులకు తీవ్ర అస్వస్థత
- ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలతో అధికారులు చెలగాటం
- విష ఆహారము అధ్వానంగా వసతి గృహాల నిర్వహణ
- కలుషిత ఆహారం తిని తరచూ విద్యార్థులకు అస్వస్థత
- కస్తూర్బా వసతి గృహాల్లో జరుగుతున్న ఘోరాలెన్నో!
- కేజీబీవీ ఎస్ఓ ను సస్పెండ్ చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్
- ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలతో సర్కారు చెలగాటం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి

**దేవరకద్ర ప్రతినిధి, జూలై 07(తీన్మార్ న్యూస్):**

పేద మధ్యతరగతి బాలికలకు కస్తూర్బా హాస్టల్లో బుక్కెడు బువ్వ కోసం కమ్మగా ఉండాల్సిన హాస్టల్ బువ్వ కలుషితమవుతోంది. అది తింటున్న పిల్లలు తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ తరహా కేసులు ఇటీవల తరచూ వెలుగుచూస్తున్నాయి. అల్పాహారమైనా, మధ్యాహ్న భోజనమైనా, రాత్రి భోజనమైనా తిండి పేరెత్తితేనే విద్యార్థులు హడలిపోతున్నారు. బాలికలకు కడుపు నింపాల్సిన తిండే వారి పాలిట విషమవుతోంది. అక్కడా ఇక్కడా అని కాదు, వనపర్తి జిల్లా, అమరచింత మండలం, పామిరెడ్డిపల్లి గ్రామం సమీపంలోని ఉన్న బాలికల హాస్టళ్లలో, గురుకులాల్లో ఇదే పరిస్థితి. కలుషితమైన ఆహారం మిషన్ భగీరథ నీళ్లు పేద ప్రజలకు అధికారులు, పాలకులు,రాజకీయ పార్టీలకు మాత్రం ఆ నీళ్లు పనికిరావు, కనుక ఫిల్టర్ బాటిల్ నీళ్లు, ఈ రకమైన వ్యత్యాసం కొనసాగుతూనే ఉన్నది. చెప్పేది ఒకటి చేసేది ఒకటి ప్రజలకు చెప్పడానికి ఉన్న సమాచారాన్ని పాలకులు ఆచరించే అవకాశం లేని దుష్ట సంప్రదాయం పరిపాలనలో కొనసాగుతున్నది అనడానికి అనేక ఉదాహరణలు చూపవచ్చు. పాఠశాలల స్థితి గతులు, సౌకర్యాలు, ఆహారము కలుషితమవుతున్న పరిస్థితులు, విద్యారంగ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సమీక్షించుకొని ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది, అధికారుల ది, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిది కూడా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూ ఉంటే ఇది పాలనా వైఫల్యం కాదా?, ప్రభుత్వం స్పందించకుంటే ఈ లోపాలను అంగీకరిస్తున్నట్లు?, లేక పట్టించుకోనట్లా?, ప్రపంచము నివ్వెరపోయే స్థాయిలో పరిపాలన అవసరం లేదు. కానీ రాష్ట్రంలోని విద్యార్థుల సంక్షేమం అభివృద్ధి సౌకర్యాలను మెరుగు పరిచి, ప్రైవేటు ఫీజులను అరికట్ట గలిగితే, ప్రభుత్వ రంగంలోనే ఉన్నత విద్య వరకు ఉచితంగా కొనసాగించగలిగితే ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తారు. ఆ నిబద్ధతకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రజలు ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. అవమానకరమైన ఇలాంటి సంఘటనలు ఎక్కడ కూడా జరగకూడదు అనేదే ప్రజల ఆకాంక్షలు.

**ఆత్మకూర్ చౌరస్తాలో మనవహారం ధర్నా..**

వనపర్తి జిల్లా, అమరచింత మండలం, పామిరెడ్డిపల్లి గ్రామం సమీపంలో కస్తూర్బా స్కూల్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 270గాను 40 మంది విద్యార్థినుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.గత రాత్రి నుంచే విద్యార్థినులు అస్వత్థతకు గురి కాగా, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అస్తవ్యస్తకు గురైన వారి పై చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ చౌరస్తాలో మనవహారం ధర్న విద్యార్థినిల ఫుడ్ పాయిజన్ కి కారణమైన ఎస్.ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.రాఘవేంద్ర, పిడిఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఉద్దేశించి మాట్లాడుతూ పరిస్థితి ఆందోళనకరంగా మారటంతో హాస్టల్ సిబ్బంది డాక్టర్లను రప్పించి వైద్యం చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయం కాస్తా బయటకు పొక్కటంతో వెంటనే ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వని కస్తూర్భ పాఠశాల యాజమాన్యం తీరుపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. అస్వస్థతకు గల కారణాలు కలుషిత నీరా లేక ఆహారమనేది తెలియాల్సి ఉంది.ఈ సంఘటన పై పలు విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. బాలికలకు ఫుడ్ పాయిజన్ కి కారణమైన ఎస్.ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.రాఘవేంద్ర, పిడిఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాలలో మొత్తం బాలికలు 270 గాను ఫుడ్ పాయిజన్ అయి సుమారు 40 మంది విద్యార్థినిలు రాత్రి చేసిన భోజనం,ఈ ఉదయం అల్పాహారంలో విషతుల్యంగా మారడంతో విద్యార్థినిలకు కడుపులో మంటతో అల్లాడిపోయి ఆసుపత్రి పాలు కావడం జరిగిందని అన్నారు.గతంలో అనేకసార్లు సమస్యల పట్ల ఎస్.ఓ దృష్టికి తీసుకెళ్లిన ఏం పట్టనట్లు వ్యవహరించడంతో పాటు విధులపట్ల, విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేదని ఆరోపించారు. విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఫుడ్ పాయిజన్ కి కారణమైన ఎస్.ఓ స్వప్న పై,సిబ్బంది పై విచారణ జరిపించి తక్షణమే సస్పెండ్ చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఘటనలు మరోసారి జరగకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని, పర్యవేక్షణ పెంచాలని, విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆత్మకూరు మండల కార్యదర్శి శ్రీహరి, ప్రజాపంథా నందిమల్ల ఎంపీటీసీ హనుమంతు, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి మోష, ప్రజాపంతా డివిజన్ కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం నాయకులు రాజన్న, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ ప్రజాసంఘాల తదితరులు పాల్గొన్నారు.









# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రెండవ రోజు సమ్మె






**రామన్నపేట, జూలై 07(తీన్మార్ న్యూస్):**

ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించవద్దని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె రెండవ రోజు సందర్బంగా సమ్మె శిభిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం వీధులన్ని పరిశుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకీరి చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినేంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుకోవడం సరైంది కాదని అన్నారు. జివో 60 ప్రకారం పెంచిన జీతాలను అమలు చేయాలని అన్నారు. మల్టీ పరపస్ విధానంతో సిబ్బంది పని చేయలొక పోతున్నారని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారని అన్నారు. సమ్మె పోరాటానికి ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుల హనుమంతు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కార్యదర్శి నకిరెకంటి రాము, మండల నాయకులు శుభకోటి శ్రీనివాస్ చారి, జింక లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగా సైదులు, ఎండి బాబు, బొడ్డు రమేష్, అంబేద్కర్, కాడె యాదమ్మ, మంచాల రేణుక, కడారి భాగ్య, ఉక్కుర్తి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెదర్లాండ్స్ వరల్డ్ కప్‌కి

# క్వాలిఫై?

ఈ ఏడాది అటు వన్డే వరల్డ్ కప్ జరగబోతుంది. అయితే ఈ మెగా టోర్ని గురించి అటు క్రికెట్ ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంది అని చెప్పాలి.అయితే ఇక ఈ ఐసీసీ టోర్నీకి ఈ ఏడాది భారత్ ఆతిథ్యం ఇస్తూ ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే




ఇక వరల్డ్ కప్ లో టైటిల్ గెలవడమే లక్ష్యంగా ప్రతి జట్టు బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వరల్డ్ కప్ కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ను ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎప్పుడు ఏ ప్రత్యర్థిని ఏ మైదానంలో ఎదుర్కోబోతున్నాము అనే విషయంపై ప్రతి జట్టుకు ఒక క్లారిటీ వచ్చింది. దీంతో ఆయా మైదానాల్లో ప్రత్యర్థిని ఎలా ఎదుర్కోవాలి అనే విషయంపై పదునైన వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో పడ్డాయి అన్ని జట్లు. అయితే ఇప్పటికే ఎనిమిది జట్లు నేరుగా వరల్డ్ కప్ కి క్వాలిఫై అయ్యాయి. కానీ మిగతా రెండు స్థానాల కోసం కొన్ని టీమ్స్ క్వాలిఫైయర్ మ్యాచ్లు ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇప్పటికే జరిగిన క్వాలిఫైయర్ మ్యాచ్ లు అటు శ్రీలంక వరుస విజయాలతో వరల్డ్ కప్ అర్హత సాధించింది. అయితే ఇక మిగిలి ఉన్న ఒక్క స్థానం కోసం ఎవరు క్వాలిఫై అవుతారు అనేది హాట్ టాపిక్ గా మారింది. ఇకపోతే ఇటీవల స్కాట్లాండ్నెదర్లాండ్స్ మధ్య మ్యాచ్ జరిగింది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ లో గెలిచిన లేకపోతే మ్యాచ్ టై అయినా స్కాట్లాండ్ కు వరల్డ్ కప్ అర్హత సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ ఊహించని రీతిలో స్కాట్లాండ్ తో మ్యాచ్లో నెదర్లాండ్స్ నాలుగు వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని అందుకుంది. దీంతో వరల్డ్ కప్ లో స్థానం దక్కించుకుంది అని చెప్పాలి. ఈ మ్యాచ్ లో తొలిత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 277/9 స్కోర్స్ చేయగా.. ఇక నెదర్లాండ్స్ 42.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించింది. ఇక దీంతో వరల్డ్ కప్ కు క్వాలిఫై అవడంతో ఆ జట్టు ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి అని చెప్పాలి. అయితే క్వాలిఫైయర్ మ్యాచ్లలో సత్తా చాటిన నెదర్లాండ్స్.. మరి వరల్డ్ కప్ మ్యాచ్ ఎలా రాణిస్తుందో చూడాలి.

## తెలుగు రాష్ట్రాల్లో ధోనికి ఉన్న క్రేజ్?



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత క్రికెట్లో ఎంతోమంది లెజెండ్స్ ఉన్నప్పటికీ ధోని మాత్రం తనకంటూ ప్రత్యేకమైన పేజీలు లికించుకున్నాడు అని చెప్పాలి.ఒక సాదాసీదా రైల్వే టికెట్ కలెక్టర్ స్థాయి నుంచి ఏకంగా దేశం గర్వించకు గొప్ప క్రికెటర్ గా ఎదిగిన అతని ప్రస్థానం ప్రతి ఒక్కరికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ ఉంది. అంతేకాదు ఒక ఆటగాడిగా మాత్రమే కాకుండా ఇక కెప్టెన్ గా కూడా భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నాడు. భారత జట్టుకు అందని ద్రాక్షలా ఉన్న వరల్డ్ కప్ ను తన కెప్టెన్సీలో రెండు సార్లు అందించి ఔరా అనిపించాడు మహేంద్రసింగ్ ధోని. అంతేకాదు వరల్డ్ క్రికెట్లో బెస్ట్ ఫినిషర్ గా బెస్ట్ వికెట్ కీపర్ గా కూడా గుర్తింపును సంపాదించుకున్నాడు అని చెప్పాలి. ఇక ఇప్పుడు క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన అతని క్రేజ్ ఇసుమంతైన తగ్గడం లేదు. ఇక ఐపీఎల్ ద్వారా అభిమానులను అలరిస్తూనే ఉన్నాడు మహేంద్రసింగ్ ధోని. అయితే ఇక ధోని కి సంబంధించిన చిన్న పోస్ట్ సోషల్ మీడియాలోకి వచ్చిన అది తెగ హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. అలాంటిది ధోని పుట్టినరోజుని అభిమానులు ఏ రేంజ్ లో సెలబ్రేట్ చేసుకుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నేడు ధోని పుట్టినరోజు అన్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న మిస్టర్ కూల్ అభిమానులందరికీ కూడా ధోని పుట్టినరోజును ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అయితే ఏకంగా మహేంద్ర సింగ్ ధోనీకి సంబంధించిన భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో గల ఒక థియేటర్ వద్ద 52 అడుగుల కటౌట్ ఏర్పాటు చేయగా.. ఇక ఏపీలోని నందిగామలో 77 అడుగుల పొడవు ఉన్న ధోని కటౌట్ ఏర్పాటు చేశారు అని చెప్పాలి. ఇక ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ధోనీకి ఉన్న క్రేజ్ ఇది అంటూ ఎంతమంది మహి ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.

# లక్ష్యసేన్, పివి సింధు శుభారంభం




కెనడా ఓపెన్ సూపర్-300లో భారత టాప్ షట్లర్లు లక్ష్యసేన్, పివి సింధు శుభారంభం చేశారు. బుధవారం రాత్రి జరిగిన తొలిరౌండ్ పోటీలో లక్ష్యసేన్ 21-18, 211-15తో 2వ సీడ్ విదిత్‌శరణ్(థారులాండ్)పై సంచలన విజయం సాధించాడు. మరో పోటీలో బి సాయిప్రణీత్ 12-21, 17-21తో కోయల్ హెూ(బ్రెజిల్) చేతిలో వరుససెట్లలో ఓడాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 4వ సీడ్ పివి సింధు 21-16, 21-9తో ఎన్‌జి తాలియా(కెనడా)పై సునాయాసంగా విజయం సాధించి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. మరో పోటీలో గద్దె శర్వాణి 12-21, 3-21తో కంటేథోంగ్(థారులాండ్) చేతిలో ఓటమిపాలైంది. రెండోరౌండ్‌లో లక్ష్యసేన్ బ్రెజిల్‌కు చెందిన కోయల్ హెూతో తలపడనున్నాడు. ఇక మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌లో పివి సింధు జపాన్‌కు చెందిన నటసుకి నిదైరాతో తలపడనుంది. ఇక పురుషుల డబుల్స్‌లో కృష్ణప్రసాద్ గరగ-విష్ణువర్ధన్ గౌడ్ జోడీ 21-14, 21-16తో చైనీస్ తైపీ జోడీని చిత్తుచేసింది. మహిళల డబుల్స్‌లో రుతుపర్ణ పండా-స్వేతపర్ణ పండా జోడీ 21-15, 15-21, 9-21తో కెనడా జోడీ చేతిలో ఓటమిపాలైంది.

# పోరాడి నెగ్గిన సిట్సిపాస్..

వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్‌లో 3వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) ఐదుసెట్ల హెూరాహెూరీ పోరులో నెగ్గాడు. తొలిరౌండ్ పోటీలో సిట్సిపాస్ 3-6, 7-6(7-1), 6-2, 6-7(5-7), 7-6(10-8)తో మాజీ యుఎస్ ఛాంపియన్ డోమినిక్ థీమ్‌పై పోరాడి నెగ్గాడు. పురుషుల సింగిల్స్ ఇతర పోటీల్లో 17వ సీడ్ హుర్కరాజ్(పోలండ్) 6-4, 6-4, 7-6(7-3)తో ఛోన్‌స్కీ(బ్రిటన్)పై గెలిచాడు. మరో పోటీలో 14వ సీడ్ మసెట్టి(ఇటలీ) 6-4, 6-3, 6-1తో స్పెయిన్‌కు చెందిన మునర్‌పై గెలిచి మూడోరౌండ్‌లోకి ప్రవేశించాడు. అన్‌సీడెడ్ వావ్రింకా 6-3, 4-6, 6-4, 6-2తో 29వ సీడ్ ఎట్ఛ్‌వెర్రీపై నెగ్గి మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లాడు. మహిళల సింగిల్స్ ఇతర పోటీల్లో మరో పోటీలో అన్‌సీడెడ్ స్విటోలినా(ఉక్రెయిన్) 6-1, 1-6, 6-1తో 28వ సీడ్, జర్మనీకి చెందిన మెర్టెన్స్‌ను ఓడించి మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. 16వ సీడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన ముఛోవా 4-6, 7-5, 1-6తో నెమ్మియర్(జర్మనీ) చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. ఇక 19వ సీడ్ అజరెంకా(రష్యా) 6-3, 6-0తో పొడొరాస్కా(అర్జెంటీనా)పై నెగ్గి మూడోరౌండ్‌లోకి ప్రవేశించింది.



# ఇంగ్లాండ్ బౌలర్ రికార్డ్?

వరల్డ్ క్రికెట్లో పాకిస్తాన్, ఇండియా తర్వాత చిరకాల ప్రత్యర్థులుగా కొనసాగుతున్న ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మకమైన ఈ యాషెష్ సిరీస్ జరుగుతుంది అన్న విషయం తెలిసిందే.ఆటగాళ్ళ మాత్రమే కాదు రెండు దేశాల క్రికెట్ ప్రేక్షకులు కూడా ఈ యాషెష్ సిరీస్ ని గౌరవంగా భావిస్తూ ఉంటాయ్. ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న యాషెష్ సిరీస్ లో భాగంగా తమ అభిమాన జట్టుకు మద్దతు పలికేందుకు స్టేడియం కు ఫాన్స్ భారీగా తరలివస్తుతున్నారు అని చెప్పాలి. ఇక ఈ రెండు జట్ల మధ్య హెూరాహెూరీగా పోరు కూడా జరుగుతూ ఉండడం గమనార్హం. యాషెష్ సిరీస్ లో భాగంగా తొలి రెండు మ్యాచ్ లలో ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించి రెండు పాయింట్లు ఆదిక్యంలోకి వచ్చింది అని చెప్పాలి. అయితే బజ్ బాల్ విధానం ద్వారా ఆస్ట్రేలియను బోల్తా కొట్టించాలి అని భావించిన ఇంగ్లాండ్ కు చేదు అనుభవం ఎదురయింది. ఈ క్రమంలోనే ఇక మూడో మ్యాచ్లో సిరీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలని భావిస్తుంది ఇంగ్లాండ్. ఇక మూడో మ్యాచ్లో ఇంగ్లాండ్ బౌలింగ్ విభాగం నిప్పులు చెరుగుతుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. దీంతో ఇక అటు ఆస్ట్రేలియాఇంగ్లాండ్ బౌలింగ్ దాటికి ఇబ్బంది పడుతూ ఉండడం కూడా చూస్తూ ఉన్నామ్. అయితే సిరీస్ లో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్లో ఇంగ్లాండ్ బౌలర్ మార్క్ వుడ్ నిప్పులు చెరిగాడు. బుల్లెట్ లాంటి బంతులను విసిరి ఆసిస్ బ్యాట్స్మెన్ లను భయపెట్టాడు. ఇక ఇన్నింగ్స్ రెండో ఓవర్ లో ఏకంగా 155.3 కిలోమీటర్ల స్పీడుతో బంతి విసిరాడు. అయితే ఇది యాషెష్ చరిత్రలోనే రెండో ఫాస్టెస్ట్ డెలివరీ అని చెప్పాలి. ఒక బంతి మాత్రమే కాదు ఆ ఓవర్ మొత్తం 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు విసిరాడు. దీంతో కవాజా క్లీన్ బౌల్డ్ అయ్యాడు అని చెప్పాలి. 2013లో ఇంగ్లాండ్ తో మ్యాచ్ లో ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ జాన్సన్ 156.8 కిలోమీటర్ల వేగంతో బంతి విసరగా.. సిరీస్ లో ఇదే అత్యంత వేగవంతమైన బంతిగా కొనసాగుతుంది.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM